క్లుప్తంగా

పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గం


సాంబయ్య

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి గ్రామంలో కాకతీయ పురుషుల పొదుపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంగునూరి సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా పుచ్చ స్వామి, డైరెక్టర్లుగా కాసిడి అజయ్‌రెడ్డి, పెండ్యాల గిరి, కొత్తపల్లి రాజయ్య, కాసు ఐలుమల్లు, కొండబత్తుల నర్సింహారాములు, పెండెం శ్రీనివాస్, నల్లా స్వామిరెడ్డి, జటబోయిన రాజయ్య, మాదాసి పవన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నంగునూరి సాంబయ్య మాట్లాడారు. గ్రామంలో 28 ఏళ్ల క్రితం పురుషుల పొదుపు సంఘం స్థాపితం అయిందన్నారు.763 మంది సభ్యులు ఉండగా రూ. 2కోట్ల నిధులు ఉన్నాయన్నారు. ప్రతి సభ్యుడికి గరిష్టంగా 9శాతం వడ్డీతో రూ. 2.30లక్షలు అప్పుగా ఇస్తున్నామని అన్నారు.

కమిటీల నియామకం

వర్ధన్నపేట : తెలుగుదేశం పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల, పట్టణంలో డివిజన్లకు కమిటీల నియామకం చేపట్టినట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చాడ మరియా(సురేఖ) తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పరిశీలకులు నాగవెల్లి సురేష్ అధ్వర్యంలో కమిటీ నియమాకం చేపట్టినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడిగా ఎండీ రజాక్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడుగా బంక సందీప్, పసుల రమేష్ (హసన్‌పర్తి), మదాసి స్వామి (పర్వతగిరి), అరూరి కుమారస్వామి (ఐనవోలు) నియమించగా, వర్ధన్నపేట పట్టణంలో 1, 2, 3, 14, 43, 44, 45, 46, 56, 64, 65, 68 డివిజన్ల అధ్యక్షులుగా రవీందర్ గుప్తా, లింగం సంపత్, పాశి కంటి రమేష్, చాడ ప్రవీణ్, బత్తిని రమేష్, గద్దం శ్రీనివాస్, కటకం కుమారస్వామి, నమిండ్ల నగేష్, కిరణ్, బైరపాక వెంకటేష్, బాలసని మోహన్, దాసరి సురేష్‌లను నియమించినట్లు తెలిపారు.

టీడీపీ పూర్వవైభవానికి పాటుపడాలి

సంగెం : తెలంగాణలో మళ్లీ టీడీపీ పూర్వవైభవానికి కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మొంద్రాయిలో టీడీపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గూడ భుజంగం, ఉపాధ్యక్షుడిగా పోలబోయిన సారంగపాణి, ప్రధాన కార్యదర్శులుగా కాసుల సురేష్, గుగులోత్ జంపయ్య, కార్య నిర్వాహక కార్యదర్శిగా మహమ్మద్ పాషా, కోశాధికారి రామా కుమారస్వామిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వరంగల్ పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యులు సంపత్‌రెడ్డి, సాంబ శివరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

లీడ్ ఫౌండేషన్ సేవలకు గుర్తింపు


రవికుమార్‌ను సన్మానిస్తున్న బాధ్యులు

నర్సంపేట : భారత సాంస్కృతిక పునరుజ్జీవ పితామహుడు రాజా రామ్ మోహన్‌రాయ్ జయంతి హైదరాబాద్ డెక్కన్ బ్రహ్మ సమాజ్ భవనంలో ఆదివారం నిర్వహించారు. కాగా లీడ్ ఫౌండేషన్ నిర్వాహకుడు నర్సంపేటకు చెందిన కాసుల రవికుమార్ సేవలను పలువురు గుర్తించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అడప సత్యనారాయణ, బ్రహ్మ సమాజ్ బాధ్యులు కాసుల రవికుమార్‌ను ఘనంగా సన్మానించారు. కాసుల రవికుమార్ మాట్లాడుతూ బ్రహ్మ సమాజ్ ఏర్పాటు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన రాజా రామ్మోహన్ రాయ్ జయంతి సందర్భంగా గుర్తింపును పొందడం గర్వకారణంగా ఉందన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

ఖానాపురం: మండలంలో ధర్మరావుపేటలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఆదివారం పోలీసులు దాడులు చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. ప్రొబేషనరీ ఎస్సై తెలిపిన కథనం ప్రకారం.. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. పేకాడుతున్న బుద్దె తిరుపతి, మేడి సమ్మయ్య, లింగాల రాములు, కాసోజు మల్లయ్య, బానోతు అనిల్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వారి వద్ద నుంచి రూ.20,150ల నగదు, 4 సెల్‌ఫోన్లు, 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నట్లు వివరించారు.

టిప్పర్ సీజ్

గీసుకొండ : ఇటుక బట్టీల కోసం కొందరు నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో చెరువు మట్టిని టిప్పర్లతో తరలిస్తుండగా మండలంలోని మనుగొండ వాసులు శనివారం అడ్డుకున్నారు. అనుమతులు లేకున్నా అక్రమంగా టిప్పర్ల ద్వారా మట్టి తరలిస్తున్నారని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో లోడ్‌తో ఉన్న టిప్పర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌ను ఆదివారం తహసీల్దార్ ఎదుట హాజరు పరచినట్లు గీసుకొండ సీఐ మహేందర్ తెలిపారు. అయితే ఆత్మకూరు మండలం పెద్దాపురం చెరువు నుంచి రేగడి మట్టిని తరలిస్తుండగా కొందరు అడ్డుకున్న విషయం చర్చనీయాంశంగా మారింది.

మరమ్మతులు మరిచారా?

కాలం నెత్తిమీదకు వచ్చినా కదలని అధికార యంత్రాంగం

- ప్రమాదపుటంచున కాట్రపల్లి ఊరచెరువు
- మత్తడి, తూముల లీకేజీలు


ధ్వంసమైన కాట్రపల్లి వందురు తూము


మరమ్మతు చేయని కాట్రపల్లి ఊర చెరువు మత్తడి


రిపేరుకు నోచుకోని తూము

సంగెం : అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారనుంది. మండలంలోని కాట్రపల్లి ఊర చెరువు మత్తడి, వందురు తూము, మిట్ల తూములు రెండు ధ్వంసమై లీకేజీ అవుతున్నాయి. చెరువు కింద 175 ఎకరాల ఆయకట్టు సాగు చేస్తున్నారు. దీనికి రెండు తూములుండగా మత్తడి వద్ద ఉన్న వందురు తూము పూర్తిగా ధ్వంసమైంది. మిట్ల తూము కూడా మరమ్మతుకు గురైంది. మత్తడి రంధ్రాలు పడి నీరు లీకేజీ వృథాగా పోయింది. దీంతో యాసంగి చెరువుకింద పూర్తిస్థాయిలో వరి సాగు చేయలేదు. కనీసం ఈ వానాకాలంలోను వరి సాగు చేద్దామనుకుంటే మత్తడి తూముల లీకేజీలతో సాధ్యమవుతుందా లేదా అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గతేడాది ధ్వంసమైన తూములు, మత్తడిని మరమ్మతు చేయించడంలో ఐబీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఐబీ అధికారుల తీరుపై విమర్శలు..

ఈ ఏడాది మార్చిలోనే అధికారులు చెరువు మత్తడి తూములు మరమ్మతులు చేస్తున్నట్లు హడావుడి చేశారు. ఇందుకు ఎవరికి తెలియకుండా చెరువు కట్టకు ఉన్న భారీ చెట్లను పక్క మండలానికి చెందిన వారికి విక్రయించారు. ఈ విషయం తెలిసి గ్రామస్తుల ఫిర్యాదుతో పత్రికల్లో కథనాలు రావడం, నరికిన చెట్ల దుంగలను గ్రామపంచాయతీకి తరలించడం తెలిసిందే. కాని నేటికి మరమ్మతుల పనులు ప్రారంభించకుండా ఉండడంలో అంతర్యం ఏంటని స్థానికులు చర్చించుకుంటున్నారు. వానాకాలం ప్రారంభమైన తర్వాత పనులేలా చేపడతారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తూములకు మరమ్మతులు చేపట్టాలంటే పూర్తిగా కట్టను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. మార్చి, ఏప్రిల్‌లో పనులు ప్రారంభిస్తే వానాకాలం ప్రారంభమయ్యే నాటికి పూర్తయ్యేవి. జూన్ వస్తున్నా పనులు ప్రారంభించలేదంటే మత్తడి, తూముల మరమ్మతులు ఈ ఏడాది సాధ్యమయ్యే పనికాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధ్వంసమైన తూములు, మత్తడికి మరమ్మతులు చేయించి పంటలు నష్టపోకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



మా గ్రామ ఊర చెరువును పట్టించుకునే నాథుడే లేడు. తూములు ధ్వంసమై రబీలో పూర్తిస్థాయిలో వరి సాగు చేసుకోలేకపోయాం.మరమ్మతులు సకాలంలో చేయిస్తే ఈ ఖరీఫ్ పంటలైనా సాగు చేసుకుంటామనుకున్నాం. ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయంటున్నారు. మత్తడి, తూములు కొట్టుకుని పోయే ప్రమాదం ఉంది. అధికారులు దృష్టిసారించి పనులు ప్రారంభించాలి. - చొల్లేటి ప్రతాప్‌రెడ్డి , రైతు కాట్రపల్లి

టెండర్లు పిలిచాం..

కాట్రపల్లి ఊరచెరువు, మత్తడి, తూముల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.23 లక్షలు మంజూరు చేసింది. టెండర్ల పిలిచాం. ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభించి పూర్తిచేస్తాం. - హమీద్, ఏఈ ఏఈ, సంగెం

'ఉగ్రవాద చర్యను వ్యతిరేకించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నర్సంపేట : అమాయక పౌరుల ప్రాణాలను తీసే ఉగ్రవాద చర్యలను తీవ్రంగా వ్యతిరేకించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టీఎస్‌డీఎఫ్) రాష్ట్ర బాధ్యులు నైనాల గోవర్ధన్, గుర్రం విజయ్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఓంకార్ భవన్‌లో టీఎస్‌డీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎంసీపీఐ(యూ), న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం), రైతు ప్రజా సంఘాల సంయుక్త సమావేశం ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహెల్గాంలో పర్యాటకులపై విచక్షణారహితంగా ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమన్నారు. పర్యాటకులకు తగిన భద్రత కల్పించడంలో విఫలమైన కేంద్రం పాకిస్తాన్‌పై దాడి చేసి ఎంతో సాధించామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పౌరుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని కల్పించేందుకు పాలకులను మేల్కొల్పేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ప్రయత్నిస్తోందని, అందులో భాగంగా జూన్ 14వ తేదీన వరంగల్‌లో భారీ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశాన్ని రక్షించుకునేందుకు సమానత్వాన్ని పొందేందుకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) నాయకులు గోనె కుమారస్వామి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, మంద రవి, నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్, సీపీఐ(ఎంఎల్) నాయకులు మోడెం మల్లేషం, న్యూడెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, చంద్రన్న, వర్గం నాయకులు సున్న అప్పారావు, మొగిలి ప్రతాప్‌రెడ్డి, జుబేర్ మహ్మద్, కాజా అస్లం, అబ్దుల్ సుభాన్, సోమిడి శ్రీనివాస్, ఊరటి హంసల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత


నగదు అందజేస్తున్న గ్రూప్ సభ్యులు

నెక్కొండ : మండలంలోని దీక్షకుంటలో గ్రామ వాట్సాప్ గ్రూప్ సభ్యులు బాధిత కుటుంబానికి చేయూత అందించి ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన శిరబోయిన లక్ష్మణ్ ఇటీవల చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు పడి మృతిచెందాడు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని తలచి గ్రూప్ సభ్యులు రూ.20వేలు జమచేసి బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పులి సుధాకర్, అనంతగిరి సూరయ్య, శిరబోయిన యాకాంబ్రం, చీపురు భాస్కర్, బండారి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

- డీఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య


మాట్లాడుతున్న సమ్మయ్య

వర్ధన్నపేట : ముస్లింలను ఇబ్బంది పెట్టడానికి తెచ్చిన వక్ఫ్ బోర్డు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేటలో పట్టణ అధ్యక్షుడు మునిగాల అరుణ్ కుమార్ అధ్యక్షతన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ భారతదేశం లౌకికత్వ దేశమని, ఇక్కడ అన్ని కులాలు, మతాల వారు జీవించొచ్చని రాజ్యాంగం చెబుతోందని, కానీ ముస్లింలను ఇబ్బంది పెట్టడం రాజ్యాంగ వ్యతిరేక చట్టాన్ని తీసుకురావడం అన్యాయమన్నారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని ఉపసంహరించుకొని ముస్లింలకు రక్షణ కల్పించకపోతే డీఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. అలాగే కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేదలకు అనుకూలంగా ఉండే విద్యను ముందుకు తీసుకు రావాలన్నారు. డీఎన్ఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా మిథున్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండేటి రామచంద్ర, యాకోబు, నాయకులు బాబురావు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

రామప్ప సందర్శన



రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పొదుపు సంఘం సభ్యులు ఆదివారం రామప్పను సందర్శించినట్లు తెలిపారు. నిత్యం వ్యవసాయక్షేత్రాల్లో బిజీగా ఉండే తాము పంటల విరామం అనంతరం కాలక్షేపంకోసం రామప్పను సందర్శించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సిరికొండ వెంకన్న, సభ్యులు ముద్రబోయిన శ్రీనివాస్, అందె వెంకట మల్లయ్య, సైదులు, నాసర్, ఖాజామియా, అబ్బాస్, యాకూబ్‌పాషా, కాంతయ్య, మౌలానా, శ్రీకాంత్, వెంకటాచారి, సురేష్, అబ్దుల్లా పాల్గొన్నారు.

ఓంకార్ పేరు పలికే హక్కులేదు

- ఎంసీపీఐ(యూ) డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

దుగ్గొండి : ఓంకార్ పేరుకు మచ్చ తెచ్చేచర్యలు చేపట్టి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన మోర్తాల చందర్‌రావుకు ఓంకార్ పేరును ఉచ్చరించే నైతికత, హక్కు లేదని ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండీ రాజాసాహెబ్ మండిపడ్డారు. ఎంసీపీఐ ప్రథమ మహాసభల పేరుతో చందర్‌రావు చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ముద్రించిన కరపత్రాలను మండలంలోని రేబల్లె గ్రామంలో పార్టీ నేతలు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 1984 ఫిబ్రవరి18న సీపీఎం నుంచి విడిపోయి అనివార్య పరిస్థితులలో ఎంసీపీఐని స్థాపించడం జరిగిందన్నారు. 2006లో దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేయాలనే తలంపుతో చివరగా యునైటెడ్ (యూ) అనే పదాన్ని జోడించడం జరిగిందన్నారు. అప్పుడు పార్టీలో ఉన్న చందర్‌రావు క్రమశిక్షణ చర్యలకు గురై తిరిగి ఎంసీపీఐ పేరుతో కార్యక్రమాలకు పూనుకోవడం ఓంకార్ చరిత్రకు విఘాతం కలిగించినట్లు అవుతుందన్నారు. నేటినుంచి ఎంసీపీఐ పేరుతో తలపెట్టిన మహాసభలను రద్దు చేసుకోవాలని లేనిపక్షంలో కార్యకర్తల కోపాగ్నికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, ఎండీ హుస్సేన్, ఏఐసీటీయూ నాయకులు సిరిబొమ్మల భాస్కర్, నాయకులు పేరబోయిన చేరాలు, పకిడె చందర్‌రావు, మేరుగు సుధాకర్, లాల్ మహ్మద్, లాసాని బాబురావు, రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులు చదువులో రాణించాలి


విద్యార్థులను అభినందిస్తున్న మోహన్ తదితరులు

నెక్కొండ : మారుమూల గిరిజన తండాలకు చెందిన విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని హథీరాం సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు భూక్య మోహన్ పేర్కొన్నారు.మండలంలోని ఉమ్మడి గొట్లకొండ గ్రామ పరిధిలో గల గిరిజన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్‌లు సాధించగా వారిని ఫౌండేషన్ బాధ్యులు ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ర్యాంక్‌లు సాధించిన 13 మంది విద్యార్థులకు షీల్డ్‌లు అందించి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ గోపినాథ్, కునుసోత్ శంకర్, భూక్య జనార్దన్, సపావట్ అమ, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం


తెగిపడిన విద్యుత్ వైర్


కాలిపోయిన మీటర్

వర్ధన్నపేట : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన మండలంలోని ఇల్లందు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ సరఫరా అయ్యే 11కేవీ లైన్ తెగి విద్యుత్ లైన్‌పై పడటంతో గ్రామంలోని గాంధీసెంటర్ నుంచి మజీద్ వీధి వరకు సుమారు 25 ఇళ్లలో విద్యుత్ ఉపకరణాలు కాలిబూడిదైనట్లు తెలిపారు. ఇంట్లో విద్యుత్ మీటర్, ఫ్రిజ్, ఫ్యాన్లు తదితర ఎలక్ట్రిక్ ఉపకరణాలు కాలిపోయినట్లు చెప్పారు. ఇదే విషయంపై ఏఈ తరుణ్‌ను వివరణ కోరగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పై స్థానికులు సమాచారం అందించారని అధికారులు సంఘటనపై వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టారని తెలిపారు.

పాకాల.. నూతన కళ


నూతనంగా ఏర్పాటు చేసిన గైరో


ట్రాంపోలిన్

ఖానాపురం : జిల్లాలో ఏకైక పర్యాటక ప్రాంతం పాకాల.. పర్యాటక రంగంలో పాకాల వెనకబడుతూ వచ్చింది.. కానీ ప్రస్తుతం పాకాలకు నూతన కళ సంతరించుకుంది. ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో పలు రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, ఇప్పటికే పలు రకాల పనులు చేపట్టారు. ఎఫ్ఆర్ఓ రవికిరణ్ ఆధ్వర్యంలో పాకాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. సరస్సుకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచే విధంగా నూతన ఆటవస్తువులు ఏర్పాటు చేస్తున్నారు. బర్మా బ్రిడ్జి, స్పైడర్ వెబ్, టైర్‌వాక్, టైర్‌నెట్, ట్రాంపోలిన్, గైరో వంటి నూతన పరికరాలను ఏర్పాటు చేశారు. కొద్దిరోజుల క్రితం బోటింగ్ సైతం ఏర్పాటు చేసి అందులో సీసీ కెమెరాలను సైతం అమర్చి బోటింగ్ చేయిస్తున్నారు. వీటిలో బర్మా బ్రిడ్జ్, స్పైడర్ వెబ్, టైర్ వాక్, టైర్‌నెట్‌లకు ఒక్కరికి రూ. 50, ట్రాంపోలిన్‌కు రూ.20, గైరోకి రూ.60 చొప్పున కేటాయించి పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చినట్లు ఎఫ్ఆర్ఓ రవికిరణ్ పేర్కొన్నారు.


పాకాలలో ఏర్పాటు చేసిన టైర్‌నెట్

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఖానాపురం: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు


దుగ్గొండి: 1993-94బ్యాచ్ పూర్వవిద్యార్థులు

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులందరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. పూర్వ విద్యార్థులు జాడి ప్రభాకర్, కాసు రాజేందర్, నోముల సంపత్, మామిండ్ల కిరణ్‌కుమార్, సీహెచ్.యాకూబ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌చారి, కర్ణాకర్, రమ, కొమురయ్య, యాదగిరి పాల్గొన్నారు.

31ఏళ్ల తర్వాత మురిపెంగా..

దుగ్గొండి : వారంతా పదేళ్ల పాటు కలిసి చదువుకుని, వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. 31ఏళ్ల అనంతరం ఒక్కచోట చేరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల పాఠశాల ఆవరణలో ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి గుర్తులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకుని ఆనందం పంచుకున్నారు.నాటి తరగతి గదుల్లో కాసేపు సేద దీరారు. అనంతరం కష్టాల్లో ఉన్న సహచరులను ఆదుకోవడానికి నిధిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తొగరు రాజు, శంకేషి రాజు కుమార్, జంగిలి రవి, యాదగిరి, మాటేటి రవి, ఎండీ బషీరుద్దిన్, లోనే శ్రీనివాస్, తొగరు రవి, లాండె రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ పాఠశాలలో 1996-97బ్యాచ్..

గీసుకొండ : గీసుకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గత స్మృతులను తలచుకుని అనుభవాలను పంచుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థి, కాంగ్రెస్ నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాలకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనంలో అప్పటి హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, రాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రమణాచారి, మోహన్‌రెడ్డి, ఎండీ రహమాన్, కర్జకంటి రామ్మూర్తి, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు వీరగోని రాజ్‌కుమార్, గాజర్ల శరత్‌కుమార్, పొగాకు శరత్, వీరగోని రంజిత్‌కుమార్, పాకనాటి సురేశ్, చాపర్తి రాజు పాల్గొన్నారు.

కొత్తూరు ఉన్నత పాఠశాలలో 2003-04లో..

రాయపర్తి : మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-2004లో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ప్రధానోపాధ్యాయుడు కె బాబురావు, ఉపాధ్యాయులు వెంకటేశం, మాధవీలత, గోపాలచారి, వెంకటేశ్వర్లు, సాంబయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కందికట్ల రాంబాబు, సురేష్, సీనపల్లి రాజు, రమేష్, సదానందం, మంద సుమన్, స్పందన, భార్గవి, శిరీష, హేమలత, శివప్రసాద్, రాజేందర్, స్వరూప, చిరంజీవి, భాస్కర్, బోనగిరి రాజు పాల్గొన్నారు.


గీసుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్ విద్యార్థులు


రాయపర్తి: కొత్తూరు ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ విద్యార్థులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పర్వతగిరి ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్

ఐనవోలు : మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పర్వతగిరి ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్ కోరారు. ఆదివారం ఐనవోలు మండలంలోని నందనం గ్రామంలో జాగృతి కళాబృందంచే పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, డయల్ 100, సీసీ కెమెరాల ఆవశ్యకత, వృద్ధ తల్లితండ్రులను సరిగా చూసుకోవాలని, అలాగే మూఢనమ్మకాలపై మ్యాజిక్‌షోతో పాటు పలు సామాజిక అంశాలపై పాటల ద్వారా వివరించారు. అదే విధంగా సైబర్ క్రైమ్స్‌ను నాటిక ద్వారా ప్రదర్శించి 1930 సైబర్ హెల్ప్‌లైన్ గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఇటీవల వాట్సాప్‌లో వచ్చే లింక్‌లను ఓపెన్ చేసి అనేక మంది డబ్బులు పోగొట్టుకుంటున్నారని, తెలియని లింక్‌లను క్లిక్ చేయొద్దని అన్నారు. సుమారు 250 మందికి పైగా ప్రజలు, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.